ప్రజాశక్తి

శనివారం 22 జూన్ 2024 5 శ్రీ సత్యసాయి





అధికారితో మాట్లాడుతున్న రైతులు

రహదారి పనులు అడ్డగింత

ప్రజాశక్తి - ముదిగుబ్బ

పుట్టపర్తి నేషనల్ హైవే 342 జాతీయ రహదారి భూములు కోల్పోయిన రైతులు రహదారి పనులను శుక్రవారం అడ్డుకున్నారు. తమకు పరిహారం ఇచ్చేవరకు పనులు చేయడానికి వీలులేదని తెగేసి చెప్పారు. రైతులకు మభ్యపెట్టి జాతీయ రహదారి పనులు చేస్తున్నారని విమర్శించారు. గతంలో ఇచ్చిన దానికంటే ఎక్కువ పరిహారం ఇవ్వాలని జాతీయ రహదారి అధికారి రాజేష్ గుప్తాను డిమాండ్ చేశారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆంజనేయులు, నాగార్జున, ప్రభాకర్, రామకృష్ణ, విశ్వనాథ్ నాయుడు, రంగం నాయుడు, రైతులు పాల్గొన్నారు.

ఆశలు రేకెత్తించి...

◆జలాశయాల్లోకి చేరని నీరు ◆తుంగభద్రకు ఆగిన ఇన్‌ఫ్లో



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సీజన్ ప్రారంభంలోనే మంచి వర్షాలు పడటంతో ఈసారి సాగునీటి కష్టాలుండవని అందరూ భావించారు. అయితే ఉన్న ఫలంగా వర్షాలు ఆగడంతో జలాశయాలకు నీరు చేరడం లేదు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సాగు,తాగునీటిని అందించే ప్రధానమైన ప్రాజెక్టులు తుంగభద్ర, శ్రీశైలం జలాశయాలు. తుంగభద్ర నుంచి ఎగువ ప్రధాన కాలువ ద్వారానూ, శ్రీశైలం నుంచి హంద్రీనీవా ద్వారా నీరొస్తుంది. ఈనెల 12వ తేదీ వరకు తుంగభద్రకు ఇన్‌ఫ్లోస్ కొంత పెరిగినట్టు కనిపించాయి. నాలుగు వేల క్యూసెక్కుల వరకు ఉండేవి. ఇప్పుడు అవి 831 క్యూసెక్కులకు పడిపోయాయి. డ్యామ్‌లోనూ నీరు చాలా తక్కువగానే ఉంది. ప్రస్తుతం 5.70 టిఎంసిల నీరు మాత్రమే నీరుంది. కర్నాటక భద్ర నది ఎగువ భాగంలో వర్షాలు పడితేనే ఇన్‌ఫ్లోస్ పెరిగే అవకాశముంది. అది వస్తే తప్ప డ్యామ్‌కు నీరు రాదు. డ్యామ్‌కు నీరొస్తేనే అనంతపురం జిల్లాకు నీటి కష్టాలు తప్పవు. ఇక శ్రీశైలంలోనూ 37.25 టిఎంసిలు నీరుంది. తక్కువ నీరు ఉండటంతో హంద్రీనీవాకు నీరొచ్చే అవకాశాలు కనిపించడం లేదు.

జిల్లాలోని జలాశాయాలు ఖాళీయే..

జిల్లాలో ప్రధానమైనది పెన్నహోబిలం ప్రాజెక్టు. దీని నిలువ సామర్థ్యం 11.1 టిఎంసి అయితే ప్రస్తుతం 0.73 టిఎంసిలే నిలువ ఉంది. అంటే 6.6 శాతం మాత్రమే నీరుంది. ఈ ప్రాజెక్టు నుంచే తాగునీటి పథకాలు ఆధారపడి ఉన్నాయి. సత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి ప్రాజెక్టులున్నాయి. వచ్చే నెల వరకు తాగునీటి ఇబ్బందులుండవు. మిడ్‌పెన్నార్ ప్రాజెక్టు నిలువ సామర్థ్యం 5.17 టిఎంసిలు అయితే 0.12 టిఎంసిలు మాత్రమే నీరు నిలువ ఉంది. 2.40 శాతం మాత్రమే ప్రాజెక్టులో నీరుంది. దీని తరువాత భైరవానితిప్ప ప్రాజెక్టు ఉంది. దీని నిలువ సామర్థ్యం రెండు టిఎంసిలు. కర్నాటకలో వచ్చిన వర్షాలకు కొంత నీరొచ్చి చేరింది. అయినా ఇప్పటికున్న నీరు. 0.72 టిఎంసి టిఎంసిలు నీరుంది. ఇలా జిల్లాలోని ప్రధానమైన ప్రాజెక్టులన్నింటిలోనూ నీరు లేదు.

గతేడాది నీరు లేక ఇబ్బందులు

2023లోనూ వర్షాభావంతో ప్రధాన ప్రాజెక్టులకు నీరు రాలేదు. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు 26 టిఎంసిలు నీరు రావాల్సి ఉంటే 17.06 టిఎంసిలే నీరొచ్చింది. హంద్రీనీవా కూడా అదే స్థాయిలోనే నీరొచ్చింది. ఈ ఏడాది వర్షాలు అధికంగా రాకపోతే సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశముంది. 2023లో నీరు లేక ఆయకట్టు కిందనున్న రైతులు కూడా ఇబ్బందులు పడ్డారు. చెరువుల్లోనూ నీరు లేక వెళవెళబోతున్నాయి. తుంగభద్ర నుంచి వచ్చే నెలాఖరుగాని నీరొచ్చే అవకాశం కనిపించడం లేదు. సకాలంలో వర్షాలు మరింతగా వచ్చి జలాశయాల్లోకి నీరొస్తే బాగుంటుందని రైతులు, ప్రజలు భావిస్తున్నారు.

మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేద్దాం

అదనపు జిల్లా న్యాయమూర్తి కంపల్లె శైలజ

ప్రజాశక్తి-హిందూపురం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి శైలజ

న్యాయవాదులు, పోలీసులు, కక్షిదారులు సమన్వయంతో జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేద్దామని అదనపు జిల్లా న్యాయమూర్తి కంపల్లె శైలజ పేర్కొన్నారు. ఈ నెల 29వ తేదీన జరిగే జాతీయ మెగా లో క్ అదాలత్ పై శుక్రవారం అదనపు జిల్లా కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులతో స్టేషన్‌ల వారీగా పెండింగ్ లో ఉన్న కేసులు, లోక్ అదాలత్ లో పరిష్కారమయ్యే అవకాశం ఉందా లేదా అన్న విషయాలను చర్చించారు. అనంతరం ఎడిజె మాట్లాడుతు ఉన్నత న్యాయ స్థానాల ఆదేశాల మేరకు ఈ నెల 29వ తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీ అయ్యేందుకు అవకాశం ఉన్న అన్ని రకాల కేసులను పరిష్కరించడం జరుగుతుందన్నారు. లోక్ అదాలత్ లో సామరస్య పూర్వకంగా సమస్యలను చర్చించుకుని రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సుకుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్ఐలు, లోక్ అదాలత్ సిబ్బంది శారద, హేమావతి తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం నగరానికి అరుదైన గౌరవం

బ్రిక్స్ దేశాల మేయర్ల సమావేశంలో పాల్గొన్న అనంత మేయర్



రష్యాలో జరుగుతున్న బ్రిక్స్ దేశాల మేయర్ల సదస్సులో పాల్గొన్న అనంత వేయర్ వసీం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

రష్యాలోని కజాన్‌లో జరుగుతున్న బ్రిక్స్ దేశాల మేయర్ల సమావేశంలో అనంత కార్పొరేషన్ మేయర్ మహ్మద్ వసీం పాల్గొన్నారు. శు క్రవారం నాడు జరిగిన బ్రిక్స్ మేయర్స్ అసోసియేషన్ సమావేశంలో ఆయన పాల్గొని అనంతపురం గురించి మాట్లాడారు. ఇందులో 50 మంది పాల్గొనేందుకు అవకాశం రాగా, భారతదేశ నుంచి కేవలం ఐదుగురు మాత్రమే అవకాశం లభించింది. ఇంతటి అద్భుత అవకాశం లభించడంపై మేయర్ వసీం ఆనందం వ్యక్తం చేశారు. 5 వేల కిలోమీటర్ల కంటే దూరంగా ఉన్న రష్యా దేశం అనంతను గుర్తించి అవకాశం ఇవ్వడం అభినందనీయం అన్నారు. ఇది అనంతపురం నగరంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరి విజయంగా భావిస్తున్నాని తెలిపారు. అనంతపురానికి సంబంధించిన వారసత్వ సంపద గురించి తెలియజేయడానికి అంతర్జాతీయ స్థాయిలో తనకు అవకాశం దక్కడానికి గర్వపడుతున్నాని చెప్పారు. భారతదేశం, ఆంధ్రప్రదేశ్, అనంతపురంలో ఉన్న సంస్కృతి, సాంప్రదాయాలను అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాలకు చెందిన మేయర్లు, ప్రతినిధులకు తెలియజేసే అవకాశం తనకు లభించిందన్నారు. ఆయా దేశాల్లోని ప్రధాన నగరాల్లో జరిగిన అభివద్ధి, ప్రస్తుతం అవలంభిస్తున్న విధానాలను తెలుసుకునే అవకాశం దక్కిందన్నారు. పర్యావరణం, మొక్కల పెంపకానికి చేపట్టిన విధానాలను అనంతపురం నగరంలో కూడా అమలు చేయడానికి అవకాశం ఉందన్నారు. వివిధ దేశాల్లో పరిపాలన ఎలా ఉందో అవగాహన ఏర్పడిందన్నారు. అనంతపురం నగరం చరిత్ర, జిల్లాకు సంబంధించి పెనుగొండ, లేపాక్షి పలు అంశాలతో కూడినటువంటి పుస్తకాన్ని అందజేయగా ఆ పుస్తకాన్ని ఎవరైనా చదువుకోవడానికి బ్రిక్స్ లైబ్రరీలో అందుబాటులో ఉంచుతామని అక్కడి ప్రతినిధులు తెలిపారన్నారు. తనకు మేయర్‌గా అవకాశం కల్పించిన వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

..అను నేను..!

◆అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం

సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యేలు రాష్ట్ర అసెంబ్లీలో బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి 14 నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు అందరూ శుక్రవారం నాడు ప్రమాణస్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి వీరిచేత ప్రమాణం చేయించారు. అనంతరం సభ్యులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముందుగా మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్, సవితమ్మలు ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తరువాత ఎమ్మెల్యేలు అక్షర వరుస క్రమంలో ఒక్కొక్కరుగా ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయా నియోజకవర్గాల్లో వారి అభిమానులు సంబరాలు చేసుకున్నారు.

ప్రజాశక్తి-అనంతపురం యంత్రాంగం

ఉరవకొండ



పయ్యావుల కేశవ్

ధర్మవరం



సత్యకుమార్ యాదవ్

పెనుకొండ



సవితమ్మ

హిందూపురం



నందమూరి బాలకృష్ణ

రాప్తాడు



పరిటాల సునీత

కదిరి



కందికుంట వెంకటప్రసాద్

పుట్టపర్తి



పల్లె సింధూర రెడ్డి

మడకశిర



ఎంఎస్.రాజు

రాయదుర్గం



కాలవ శ్రీనివాసులు

అనంతపురం



దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

శింగనమల



బండారు శ్రావణీశ్రీ

తాడిపత్రి



జెసి.అస్మిత్‌రెడ్డి

కళ్యాణదుర్గం



అమిలినేని సురేంద్రబాబు

గుంతకల్లు



గుమ్మనూరు జయరాం

నిర్వాసితులకు త్వరలో పరిహారం

జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్




సమావేశంలో మాట్లాడుతున్న జేసీ

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లాలో జాతీయ రహదారులకు కోసం భూములు కోల్పోయిన రైతులకు త్వరలోనే నష్టపరిహారం అందిస్తామని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కోర్టు చాంబర్ లో భూసేకరణ నష్టపరిహారంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జేసీతో పాటు పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, జాతీయ రహదారుల ఎస్ఇ గిడ్డయ్య, ధర్మవరం, కదిరి, ఆర్డీవోలు వెంకట శివ సాయిరెడ్డి, వంశీకృష్ణ, తహశీల్దార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రైతులకు నష్టపరిహారం అందించడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ నియమించడం జరిగిందన్నారు. పరిహారం అందించడానికి ఆయా ప్రాంతాల్లో భూమి కోల్పోయిన రైతుల పేర్లు సర్వే నెంబరు విస్తీర్ణం తదితర అంశాలపై సోమవారం లోపు నివేదికలు అందజేయాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సుమారు 11. 04 కోట్ల రూపాయలు పంపిణీకి చేయడానికి అధికారులు సిద్ధం చేయాలన్నారు. పుట్టపర్తి ప్యాకేజీ రెండు క్రింద రెండు లైన్లు రోడ్డు, నాలుగు రోడ్ల విస్తరణ వలన పుట్టపర్తి నుంచి కోడూరు వరకు భూములు కోల్పోయిన రైతులకు కూడా నష్టపరిహారం అందజేయడం జరుగుతుందన్నారు. బుక్కపట్నం పట్టణంలో కొంత భూమి పుట్టపర్తి, ఎనుములపల్లి, కప్పల బండ, ఇరగరాజు పల్లి, పెడపల్లి, గోరంట్ల, మల్లాపల్లి, గోరంట్ల, పెనుకొండ డివిజన్లోని చిలమత్తూరు, శెట్టిపల్లి, కోడూరు గ్రామాల రైతులకు పరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహశీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఓబుళదేవరచెరువు మండలంలోని ఇనగలూరు గ్రామ రైతులకు మంగళవారం పరిహారం అందజేస్తామని జాయింట్ కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. శుక్రవారం ఆ గ్రామ రైతులు 20 మంది రైతులు జెసిని కలిశారు. వారితో చర్చించి స్వయంగా తానే పర్యటించి గ్రామంలో పరిహారం అందిస్తామన్నారు.

గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయీస్ అసోసియేషన్

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జయ ప్రసాద్‌రెడ్డి



జయ ప్రసాద్ రెడ్డిని అభినందిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు

ప్రజాశక్తి - హిందూపురం

గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఆసోసియేషన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా హిందూపురం పురపాలక సంఘ పరిధిలోని 6వ వార్డు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న డేటా ఆపరేటర్ సెక్రేటరీ జయ ప్రసాద్ రెడ్డిని నియమిస్తు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ భీమిరెడ్డి అంజన్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. అదే విధంగా హిందూపురంలో వార్డ్ అడ్మిన్ సెక్రటరీగా పనిచేస్తున్న చంద్ర శేఖర్ ను రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించారు. మడకశిర మండలం మరూరు గ్రామసచివాలయం లో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న హర్షవర్ధన్ ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్ర కమిటీలో శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన ముగ్గురిని ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తామన్నారు. రాష్ట్ర కమిటీలో తగిన ప్రాధాన్యం ఇచ్చి నియమించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ భీమీరెడ్డి అంజన రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

సంతల నిర్వహణకు వేలంపాట

ప్రజాశక్తి - కొత్తచెరువు

కొత్తచెరువు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024 ,25 సంవత్సరానికి సంబంధించి 9 నెలలకు గాను శుక్రవారం వారపు సంత, దినసరి సంత, బస్టాండు, సులభ కాంప్లెక్స్‌కు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచి రాధా నాగరాజు ఆధ్వర్యంలో వీటిని నిర్వహించారు. వారపు సంత నిర్వహణను ఉపేందర్ రూ. 6.35 లక్షలకు దక్కించుకున్నారు. దినసరి సంత సి శ్రీనివాసులు రూ.2, 20,800లకు దక్కించుకున్నారు, బస్టాండు నిర్వహణను సివి శ్రీరాములు రూ. 4, 50, 300లకు దక్కించుకున్నారు. సులభ కాంప్లెక్స్ ఎల్లప్ప రూ. 45,100లకు దక్కించుకున్నారు. వేలం పాట దక్కించుకున్న వారు జూలై 1వ తేదీ నుండి సుంకము వసూళ్ల చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఒ శివకుమారి, ఎంపీడీవో సిద్ధారెడ్డి, ఇన్‌ఛార్జి కార్యదర్శి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి స్వాగత ఏర్పాట్లు

ప్రజాశక్తి - పరిగి

పెనుగొండ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా మొదటిసారి పెనుగొండకు వస్తున్న సవితమ్మకు ఘన స్వాగతం పలికేందుకు పరిగి మండల నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలని టిడిపి సీనియర్ నాయకులు పిలుపునిచ్చారు. పెనుగొండలో పార్టీ ఎదుగుదలకు ఎన్నో కష్టాలు పడి, ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందిన సవితమ్మ పెనుగొండకు వస్తున్న ౨ తరుణంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధమైనట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సవితమ్మ సోదరుడు మారుతి ప్రసాద్, మాజీ జడ్పిటిసి సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మణ్ రావు, ఊటుకూరు మాజీ సర్పంచి ఈశ్వరప్ప, చౌడప్ప, శ్రీనివాస్ రెడ్డి, వడ్డెర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మాతాశిశు మరణాలను పూర్తిగా తగ్గిద్దాం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

శ్రీ సత్య సాయి జిల్లాలో మాతా శిశు మరణాలు జరగకుండా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మంజువాణి పేర్కొన్నారు. ఈమేరకు ఆమె శుక్రవారం జిల్లా కార్యాలయంలో డిస్టిక్ లెవెల్ సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా జరిగిన మాతా శిశు మరణాల పట్ల అధికారులు తమ నివేదిక అందజేశారు. ఇందులో భాగంగా మే నెలలో మాతృ మరణాలు 3, శిశు మరణాలు 10 సంభవించాయని చెప్పారు. ఏతల్లి జన్మనిస్తూ మరణించకూడదని ఏబిడ్డ జన్మిస్తూ మరణించకూడదని డిఎంహెచ్ఒ చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ తిప్పేంద్ర నాయక్ డిప్యూటీ డిఎంహెచ్ఒ సెల్వియా సాల్మన్, కెసికె. నాయక్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'పల్లె' నాయకత్వంలోనే అభివృద్ధి

ప్రజాశక్తి - బుక్కపట్నం

పల్లె నాయకత్వంతోనే అన్ని వర్గాలు అభివృద్ధి సాధిస్తాయని మండల టిడిపి నాయకులు తెలిపారు. పుట్టపర్తి తొలి మహిళా శాసన సభ్యురాలుగా పల్లె సింధూర రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడంతో మండల కేంద్రంలో టిడిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. బాణాసంచి కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాగి పంట విస్తీర్ణాన్ని పెంచండి

ప్రజాశక్తి - మడకశిర

ఖరీఫ్ సీజన్లో సాగు చేసే ప్రధాన పంటల్లో ఒకటైన రాగిపంట విస్తీర్ణాన్ని పెంచాలని జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ సనావుల్లా కోరారు. ఈ మేరకు శుక్రవారం మండలకేంద్రంలో వేరుశనగ కంది రాగి మొక్కజొన్న పత్తి పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులపై రైతు భరోసా కేంద్రం సిబ్బందికి, రైతులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నానో యూరియా, నానో డిఎపి వాడకం వల్ల కలిగే లాభాల గురించి రైతులకు స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి అబ్దుల్ అలీ, వ్యవసాయ విస్తరణ అధికారి కౌసర్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్లపట్టాలివ్వాలి

ప్రజాశక్తి - లేపాక్షి

మండల కేంద్రంలోని నిరుపేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వాలని సిపిఐ నాయకులు కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహశీల్దార్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లేపాక్షి గ్రామ రెవిన్యూ పొలంలో సర్వేనెంబర్ 358లో ఇల్లు లేని 40మంది కి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివప్ప, నారాయణ రెడ్డి, గౌతమ్, మురళి తదితరులు పాల్గొన్నారు

ప్రజలకు అందుబాటులో రెవెన్యూ శాఖ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

రెవెన్యూ శాఖ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండిఅన్ని సేవలను అందిస్తూ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని డిఎఒ వెంకటస్వామి పేర్కొన్నారు. పుట్టపర్తి రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డిఎఒ వెంకటస్వామిచ తహశీల్దార్ వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అందిస్తున్న సేవల గురించి వివరించారు. ఈసందర్భంగా రిటైర్డు రెవెన్యూ అధికారులు నాగార్జున శెట్టి, ఆశోక్ గుప్తా, నారాయణ స్వామిని సన్మానించారు. ఈ కార్యక్రమములో నరసింహులు, ఉదయకుమార్, మనోజ్ కుమార్ రెడ్డి, మంజుల, డిటిలు, డిఐ సర్వే. శేఖర్, లక్ష్మి బాయి, సర్వేయర్, విఆర్ఒ మనోహర్, శ్రీరాములు, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

'నీట్' అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి : ఎస్ఎఫ్ఐ



నిరసనలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - కొత్తచెరువు

నీట్ ప్రవేశ పరీక్ష అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తచెరువులోని సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విద్యార్థులతో నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలన్నారు. నీట్ యుజి ఫలితాల్లో హర్యానాకు చెందిన ఒకే పరీక్షా కేంద్రంలో ఏడుగురు విద్యార్థులకు ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకు రావడంతో పలు అనుమానాలకు వ్యక్తం అవుతున్నాయన్నారు. అదే పరీక్షా కేంద్రంలో ఎగ్జామ్ రాసిన జాన్వి, అనే విద్యార్థికి 163 ప్రశ్నలకు జవాబు చేయగా 636 మార్కులు రావాల్సి ఉండగా 720 మార్కులు వచ్చాయన్నారు. మరి ఎంతో మంది విద్యార్థులకు 718 మార్కులు వచ్చాయని 719 మార్కులు కూడా వచ్చాయని ఇది ఎలా సాధ్యమైందని అన్నారు. 44 మంది అభ్యర్థులకు 715 నుండి 720 మార్కులు పెరిగాయన్నారు మరి కొంతమంది విద్యార్థులకు వందకు పైగా గ్రేస్ మార్కులు కలిపారని అన్నారు. ఇది ఇలా ఉంటే మొదటిసారి 14వ తేదీ ఫలితాలు విడుదల చేస్తామని జూన్ 4వ తేదీనే విడుదల చేయడంతో ఎన్నో సందేహాలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యను ప్రైవేటీకరణ చేస్తున్నదని విమర్శించారు. దేశమంతా ఒకే పరీక్ష విధానాన్ని పెట్టి రాష్ట్రాల హక్కులను కేంద్రం కాలరాసిందన్నారు. ఈ పరీక్షలు నిర్వహించిన ఏజెన్సీ పైన విచారణ జరిపించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పవన్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

జూలైలో రాయలసీమ జిల్లాల ఎంపీ, ఎమ్మెల్యేలకు సన్మానం

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

రాయలసీమ జిల్లాల్లో ఎంపికైన బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీ లకు చెందిన ఎంపీ ఎమ్మెల్యేలను సన్మానిస్తామని బీసీ ఐక్యవేదిక నాయకులు తెలిపారు. బిసి ఐక్యవేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ, జిల్లా అధ్యక్షులు కొట్టాల శ్రీరాములు ఆధ్వర్యంలో స్థానిక సాయిఆరామం అతిథిగృహంలో జిల్లా స్థాయి నాయకుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై రెండవ వారంలో పుట్టపర్తిలో ఈ సన్మాన కార్యక్రమం జరుపుతామన్నారు. జిల్లాలో ఇద్దరు బీసీలకు మంత్రి పదవులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు ఎన్నికలలో టిడిపి అధిష్ఠానం సముచిత ప్రాధాన్యత కల్పించిందన్నారు. ఇందులో నూతనంగా మొదటి సారి అసెంబ్లీలో అడుగుపెట్టిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ప్రజా ప్రతినిధులకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. వచ్చే నెలలో జరిగే సన్మాన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక సంఘం ఉపాధ్యక్షులు బాపనపల్లి శివప్ప, బీసీ సంఘం ఉపాధ్యక్షులు కేశాని ఆదినారాయణ, కార్యదర్శి బెల్లం తిరుపాలు, నాయకులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న బిసి ఐక్యవేదిక నాయకులు



ఆలయ కమిటీ వారికి విరాళాన్ని అందిస్తున్న శ్రీనివాస రావు

ఆలయ అభివృద్ధికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని గాంధీ చౌక్ ఐదు లాంతర్ల సర్కిల్ ఎదురుగా త్వరలో నిర్మించనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణం కోసం దాతలు ఆర్థికసాయం అందజేశారు. ఎమ్మెల్యే బాలకృష్ణ రాజకీయ కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు శుక్రవారం బాలయ్య నివాసంలో ఆలయ కమిటీ వారికి రూ. 2,0116 విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు జేఈ వెంకటస్వామి, అధ్యక్షులు రాఘవేంద్ర, కార్యదర్శి నిమ్మకాయల రాము, డైరెక్టర్లు చంద్రమోహన్, రామాంజి, ఆకుల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

ప్రజాశక్తి-హిందూపురం

పురపాలక సంఘ వ్యాప్తంగా అన్ని వార్డుల్లో మౌళిక సదుపాయాల కల్పన కోసం చర్యలు తీసుకుంటామనిమున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 28వ వార్డులో కమిషనర్ పర్యటించి, వార్డు ప్రజలను కలిసి వార్డులో ఉన్నా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సంబందిత అధికారులను అక్కడికి పిలిపించి సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రతిపక్ష నాయకులు డి రమేష్, వార్డ్ ఇన్‌ఛార్జి జ శివకుమార్, విజయ్ కుమార్, నరసింహమూర్తి, గణేష్, మూర్తి, నాగరాజు, పాండు, రామాంజి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



వార్డు ప్రజలతో సమస్యలను తెలుసుకుంటున్న కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి

చిరుధాన్యాల సాగుపై దృష్టిసారించండి



చిరుధాన్యాలు రైతుకు అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - కదిరి టౌన్

రైతులు చిరుధాన్యాల సాగుపై దృష్టిసారించాలని ఏరువాక కేంద్రం పుట్టపర్తి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం జాన్సన్, కె. రామసుబ్బయ్య పేర్కొన్నారు. స్థానిక పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త రామసుబ్బయ్య ఆధ్వర్యంలో చిరు దాన్యాల సాగు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. జాన్సన్ మాట్లాడుతూ మిల్లెట్స్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రసన్న రాజేష్ మాట్లాడుతూ సస్యరక్షణ ఎరువులు, యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. డాక్టర్ డాక్టర్ మాధవీలత మాట్లాడుతూ చిరుధాన్యాల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు, కదిరి వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ, శాస్త్రవేత్తలు రైతులు పాల్గొన్నారు.

పత్తి మొక్కలు ధ్వంసం

ప్రజాశక్తి -మడకశిర

నియోజకవర్గ పరిధిలోని అమరాపురం మండలం గోల్ల మారనహళ్ళి గ్రామంలో మంజునాథ్ అనే రైతు పొలంలోని పత్తిమొక్కలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి శుక్రవారం బాధిత రైతు పొలాన్ని పరిశీలించారు. మొక్కలు ధ్వంసం చేసిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు గణేష్, నరసింహమూర్తి, శివరుద్రప్ప, విశ్వనాథ్, జయకుమార్, రామచంద్రప్ప, మంజునాథ్, దాదు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్లు పంపిణీ

ప్రజాశక్తి - తనకల్లు

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో టిడిపి నాయకులు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ కార్యక్రమాన్ని తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, కుంచె నాగేంద్ర ప్రసాద్, తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్, పీజీ మల్లికార్జున, తోట సరోజమ్మ, మహబూబ్ బాషా, మల్లెపూల రవి, తీరుపల్లి దామోదర్, తోట కిషోర్, ప్రసాద్, మురళి, చిన్నప్ప, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 36, 37 వార్డ్ లోని అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ సంసిద్ధత లో భాగంగా శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ రెడ్డి రమణమ్మ, సూపర్‌వైజర్లు, శాంతి, అనిత, వార్డ్ కౌన్సిలర్లు భారతి, మహాలక్ష్మి పాల్గొని మూడు సంవత్సరాలు నిండి కొత్తగా నమోదైన పిల్లలచేత సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మంత్రి సవితమ్మకు ఘన స్వాగతం పలుకుదాం

ప్రజాశక్తి - సోమందేపల్లి

పెనుకొండ ఎమ్మెల్యే సవిత రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా పెనుకొండ నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా ఆమె పర్యటనను విజయవంతం చేద్దామని టిడిపి నాయకులు అన్నారు. శుక్రవారం పెనుకొండ పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కేశవయ్య, చిన్న వెంకటరాముడు, శ్రీనివాసులు, గుట్టూరు సూర్యనారాయణ, శ్రీరాములు, రఘువీరచౌదరి, లక్ష్మినారాయణ రెడ్డి, త్రివేంద్ర, ప్రసాద్, వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి - ముదిగుబ్బ

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి కూటమి నాయకులు శుక్రవారం పాలాభిషేకం చేశారు. మండల కేంద్రంలోని బస్సు షెల్టర్ సమీపాన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, ప్రభాకర్ నాయుడు, జయప్ప, సోమల ప్రకాష్, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - లేపాక్షి

మండల పరిధిలో ని కంచిసముద్రం పంచాయతీ కేంద్రం లో అంగన్వాడీ కార్యకర్తలు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిడిపిఒ రెడ్డి రమణమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు శాంతమ్మ, రూప, సుజి, శశికళ, గాయిత్రి, ఉమాదేవి, సుమ తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : మండల పరిధిలోని కోడూరు పంచాయతీ సుబ్బరావుపేట అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్‌డేను ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీవో రెడ్డిరమణమ్మ, సూపర్వైజర్ సునీతాభాయి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడితూ అంగన్వాడీ కేంద్రాల సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చంద్రబాబు, లోకేష్‌ను కలిసిన 'కందికుంట'

ప్రజాశక్తి - కదిరి అర్బన్

అసెంబ్లీలో సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌ను కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం కదిరి ఎమ్మెల్యేగా కందికుంట అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేశారు. దీంతో కదిరి నియోజకవర్గంలో టిడిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ చేత ప్రోటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు.





అసెంబ్లీతో సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో కదిరి ఎమ్మెల్యే 'కందికుంట'

యోగాతో మానసిక ప్రశాంతత



పుట్టపర్తిలో యోగా చేస్తున్న ఎస్పీ, తదితరులు



పరిగిలో యోగా చేస్తున్న యువకులు

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

యోగ సాధన వల్ల జీవితంలో ఎన్నో మంచి మార్పులు రావడమే కాక మానసిక ప్రశాంతత లభిస్తుందన్లి ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. ప్రపంచ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ మాధవ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత జీవనశైలిలో ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యగా మార్చుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యతో పాటు యోగా చేస్తూ మానసిక ఉల్లాసాన్ని పొంది ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని సూచించారు. ధ్యానం మైండ్ ని శుద్ధిచేసే ఓ ప్రక్రియ అని అన్నారు. పోలీసులు తమ విధులు, రోజువారి కార్యక్రమాలతో ఆరోగ్య మానసిక ఒత్తిడికి గురవుతుంటారని, యోగ సాధన చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుండి పూర్తిగా బయటపడవచ్చునని అన్నారు. నేడు ప్రపంచంలో యోగా ఎంతో ఆదరణ నోచుకుంటుందని యోగా గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు తిరుమలేశు, డీఎస్పీలు వాసుదేవన్, విజయ్ కుమార్, రాజా రమేష్, ఆర్ఐలు చంద్రశేఖర్ రవికుమార్, సిఐలు కొండారెడ్డి, హేమంత్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ :యోగా జీవితంలో భాగమవ్వాలని జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ పేర్కొన్నారు. శుక్రవారం అంతర్థాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో యోగాసనాలు చేసి యోగా విశిష్టతను జడ్జి వివరించారు. యోగా గురువు చంద్రశేఖర్ రెడ్డి జడ్జితో పాటు న్యాయవాదులు కోర్టు సిబ్బందితో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ యోగా క్రమం తప్పకుండా చేస్తే అందమైన శరీరం పొందడంతో పాటు ఆరోగ్యంగా ఉండవచ్చునని అన్నారు. మానసిక ప్రశాంతతకు యోగా చక్కటి సాధనం అని అన్నారు. అనంతరం యోగా గురువు చంద్రశేఖర రెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి, న్యాయవాదులు శ్రీనివాసులు, లెక్కల యదుభూషన్, ఇందిర, చల్లా చంద్రశేఖర్, కోర్టు సూపరింటెండెంట్ బాలాజీ నాయక్, సిబ్బంది మంజునాథ్, అశ్వర్థ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : మానసిక ప్రశాంతత పొందాలంటే యోగా చేయాలని సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మీనాక్షి సుందరి తెలిపారు. మానసిక ప్రశాంతత యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. యోగా, వ్యాయామం చేయడానికి సమయం లేదని సాకులు చెప్పే కన్నా సమయాన్ని సమకూర్చడమే గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి , సుబ్బరాజు గుప్తా, నరసింహులు, ప్రభాకర్‌రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

మడకశిర : ఆరోగ్య పరిరక్షణకు యోగా తప్పనిసరి అని శ్రద్ధ ఇంటెలెక్చువల్ స్కూల్ చైర్మన్ రాధాకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మడకశిర మండల పరిధిలోని ఆర్, అనంతపురం గ్రామ సమీపంలో ఉన్న శ్రద్ధ ఇంటెలెక్చువల్ స్కూల్లో యోగా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులతో కలిసి యోగా చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే అన్నిటికంటే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తిమ్మయ్య , వైస్ ప్రిన్సిపల్ సచిన్ టీచర్ చిరంజీవి , యోగ ఉపాధ్యాయుడు ఈశ్వర్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు ,

పెనుకొండ టౌన్ : యోగాతో ఆరోగ్యమని మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు టి.వాసుదేవన్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పెనుకొండ కోర్టు ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. యోగా గురువు వెంకటేశులు సమక్షంలో యోగా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు యోగాసనాలను నేర్పించారు. యోగా చేయడం ద్వారా ఆరోగ్యం గా ఉంటారని, బిపి షుగర్ బిపి వంటి వ్యాధులు అదుపులో ఉంటాయనియోగా గురువు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బుజ్జప్ప, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్, పెనుకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పరిగి : యోగా ద్వారా ఆరోగ్యం సాధ్యపడుతుందని సేవ మందిర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల యోగా శిక్షణ అధ్యాపకుడు రామలింగప్ప అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పరిగి మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఇందులో భాగంగా పరిగి మండలంలోని కొడిగేనహళ్లి ఏపీఆర్జేసీ కళాశాల విద్యార్థులు యోగాసనాలు వేశారు. పరిగి మండల కేంద్రంలోని విశ్వ దీప్తి పాఠశాలతో పాటు ఇండియన్ డిజైన్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ గార్మెంట్స్ లో చిన్నారులతో యోగాసనాలు వేయించారు. ప్రతి ఒక్కరూ యోగాసనాలను తప్పనిసరిగా వేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సంస్థ ఏజీఎం మహేష్ పిలుపునిచ్చారు.

పుట్టపర్తి క్రైమ్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సత్యసాయి విద్యాసంస్థల విద్యార్థులు చేసిన యోగ విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. శుక్రవారం సత్యసాయి ఇండోర్ స్టేడియంలో విద్యార్థులు వివిధ భంగిమలలలో చేసిన యోగ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ యోగా వల్ల మానసిక ఉల్లాసంతో పాటు మనిషికి ప్రశాంతత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి కళాశాల, ఈశ్వరమ్మ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

హిందూపురం : ప్రతి మనిషి నిత్య జీవితంలో యోగా అనేది ఒక అలవాటుగా మారాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ సూచించారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కోర్టు ఆవరణలో యోగా అభ్యసన కార్యక్రమం జరిగింది. అదే విధంగా రూరల్ మండలం సంతేబిదనూరులో ఆయుర్వేద వైద్యాధికారి అనురాధ ఆధ్వర్యంలో సంతేబిదనూరు, జిల్లా పరిషత్ పాఠశాల, సరస్వతి విద్యామందీరంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. విప్రో కేర్స్ సహకారంతో వాసవ్య మహిళా మండలి చే కుశల్ హెల్త్ కేర్ క్లినిక్ వారి ఆధ్వర్యంలో హిందుపురం మండల పరిధిలోని పూలమతి, కోటిపి, తుమకుంట చౌళూరు, కర్ణాటక రాష్టంలోని గౌరీబీదనూర్ మండలోని మెల్య గ్రామాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో యోగా కార్యక్రమం నిర్వహించారు. కోర్టు ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో న్యాయమూర్తులు మాట్లాడుతు ప్రతి ఒక్కరూ తమ జీవితంలో యోగాను ఒక అలవాటుగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాధమ్మ, లక్ష్మమ్మ, కష్ణవేణి, మల్లేశ్వరి, శిరీష, రమాదేవి, మౌనిక, కుశల్ మిత్రలు రాధమ్మ, లలితమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగాబాలయేసు డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం ప్రిన్సిపాల్ డాక్టర్. జియావుల్లా ఖాన్ అధ్యక్షతన జరిగింది. ఇందులో యోగా గురువులు గురుప్రసాద్, నారాయణ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొని యోగా వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు అశ్వర్థ నారాయణ, హరీష్, శివరామి రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.